భారీగా ఏసీపీల బదిలీలు

(ఆంధ్రజ్యోతి, రంగారెడ్డిజిల్లా ప్రతినిధి)

ఉమ్మడి జిల్లాలో భారీ స్థాయిలో ఏసీపీలు బదిలీ అయ్యారు. రాష్ట్ర వ్యాప్తంగా 77 మంది ఏసీపీలను బదిలీ చేసిన ప్రభుత్వం రాచకొండ, సైబరాబాద్ కమిషనరేట్ల నుంచి అనేక మందికి స్థానచలనం కల్పించింది. రాచకొండ కమిషనరేట్‌లో ఎస్‌ఓటీలో పనిచేస్తున్న వి. శ్రీకాంత్ గౌడ్‌ను శంషాబాద్ ఏసీపీగా నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. అలాగే సిద్దిపేటలో పనిచేస్తున్న సీహెచ్ శంకర్‌రెడ్డిని మేడ్చల్ ఏసీపీగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్‌రెడ్డిని డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేయాలని ఆదేశించారు. స్పెషల్ బ్రాంచ్‌లో పనిచేస్తున్న బాలగంగిరెడ్డిని పేట్ బషీరాబాద్ ఏసీపీగా నియమించారు. హెచ్‌ఎండీఏలో డీఎస్పీగా పనిచేస్తున్న జానకీరెడ్డిని మహేశ్వరం ఏసీపీగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న కాంతారెడ్డిని ఏసీబీకి బదిలీ చేశారు. సీసీఎస్‌లో పనిచేస్తున్న ఎస్ లక్ష్మీనారాయణను షాద్‌నగర్ ఏసీపీగా నియమించారు. ఇక్కడ పనిచేస్తున్న రంగస్వామిని డీజీ ఆఫీస్‌లో రిపోర్టు చేయాలని ఆదేశించారు. వెయిటింగ్‌లో ఉన్న ఎన్ శ్రీనివాస్‌ను పరిగి డీఎస్పీగా నియమించారు. అయితే శ్రీనివాస్ నాలుగు నెలల నుంచి ఇక్కడ ఇన్‌చార్జ్ డీఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గౌతమ్

టిమ్స్ నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి

» మేడ్చల్ కలెక్టర్ గౌతమ్

మేడ్చల్ ప్రతినిధి, మే 19(ఆంధ్రజ్యోతి): టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనులలో వేగం పెంచాలని కాంట్రాక్టర్లకు, సంబంధిత అధికారులకు కలెక్టర్ గౌతమ్ ఆదేశించారు. ఈ మేరకు సోమవారం టిమ్స్ ఆస్పత్రి నిర్మాణ పనుల పురోగతిపై నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ మాట్లాడారు. టిమ్స్ నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఆస్పత్రి పనుల పురోగతిపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా సంబంధిత కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. 90 శాతం పనులు పూర్తయ్యాయని, ఇంకో రెండు నెలల్లో మిగతా పనులు పూర్తవుతాయని తెలిపారు. కొన్ని చోట్ల రీ డిజైన్ వలన కొంత అదనపు నిధులు అవసరమవుతున్నాయని కాంట్రాక్టర్ కలెక్టర్‌కు వివరించారు. చట్టబద్ధమైన ఆమోదాలు అటవీ శాఖ, ఏఏఐ, పర్యావరణ అనుమతి, సికింద్రాబాద్, కంటోన్మెంట్ బోర్డు నిర్మాణానికి ఎన్‌వోసీ జారీ, నిర్మాణం కోసం విద్యుత్, నీటి కనెక్షన్ పనులు పూర్తయినట్లు పేర్కొన్నారు. ఆసుపత్రిలో ఫర్నిచర్ ఏ విధంగా అందిస్తారని కలెక్టర్ అడుగగా, అధునాతన పరికరాలైన మెడికల్ ఎక్విప్‌మెంట్, ఆపరేషన్ థియేటర్లు నిర్మించేందుకు అగ్రిమెంట్‌లో జరిగిందని, అదేవిధంగా ఏర్పాటు చేస్తామని అధికారులు వివరించారు. కొన్ని అంశాలకు అవసరమైన డీఎంఏ అనుమతుల విషయంలో కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. ఎప్పటివరకు ఆస్పత్రి పనులు పూర్తి చేసి అప్పగిస్తారని కలెక్టర్ అడుగగా డిసెంబర్ 2025 నాటికి పూర్తి చేసి అప్పగిస్తామని కాంట్రాక్టర్ చెప్పారు. సమావేశంలో ఆర్‌అండ్‌బీ ఈఈ వనజ, ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, డీఎంహెచ్‌వో ఉమాగౌరి పాల్గొన్నారు.

ఇటీవల చోటుచేసుకున్న పరిణామాలతో బీజేపీకి జాతీయ స్థాయిలో ఆదరణ రోజురోజుకూ పెరుగుతుంటే జిల్లాలో మాత్రం నాయకత్వ లోపంతో ప్రజలకు ఆశించిన స్థాయిలో చేరువ కాలేకపోతోంది. ప్రజలు ప్రత్యామ్నాయం వైపు ఆలోచన చేస్తున్నా సద్వినియోగం చేసుకునే పరిస్థితిలో పార్టీ నాయకత్వం లేదనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పార్టీలోని అన్ని వర్గాలు, కమిటీలు, నాయకులను సమన్వయం చేసుకుంటూ ప్రజలకు చేరువయ్యేందుకు ప్రయత్నించాల్సిన పార్టీ నాయకత్వం ఆ దిశగా ముందుకు సాగడం లేదనే అసంతృప్తి కేడర్‌లో రాజుకుంటోంది. పార్టీ అధ్యక్ష బాధ్యతల్లో కొనసాగే నాయకుడు పార్టీలోని సీనియర్, జూనియర్ నాయకులతోపాటు అన్ని మోర్చాల బాధ్యులతో ఎప్పటికప్పుడు చర్చిస్తూ ముందుకు సాగాల్సి ఉండగా జిల్లాలో ఆ పరిస్థితి కనిపించడం లేదు. పార్టీ బలోపేతానికి ఏళ్లుగా పని చేస్తున్న కింది స్థాయి నాయకులు, కార్యకర్తలు నాయకత్వ వైఖరితో ఏం పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.

- వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి)



కమలంలో కుమ్ములాటలు!

రాజుకున్న అంతర్గత పోరు.. పెరుగుతున్న దూరం

నాయకుల మధ్య ముదిరిన విభేదాలు
జిల్లా అధ్యక్షులకు సహకరించని కేడర్
ఇంతకుముందు ఆ ఇద్దరు అధ్యక్షుల పరిస్థితి అదే..
ప్రస్తుతం అందరినీ సమన్వయం చేసుకోలేకపోతున్న వైనం
కొత్త కార్యవర్గం కూర్పునకు ఇంకెంత కాలమో!

బీజేపీ జిల్లా అధ్యక్ష బాధ్యతల్లో కొనసాగుతున్నవారు అందరిని కలుపుకొని వెళ్లలేకపోవడం, కింది స్థాయి నాయకత్వం సక్రమంగా పనిచేయకపోవడం ఆ పార్టీలో సర్వసాధారణంగా మారింది. కరణం ప్రహ్లాదరావు మొదలుకుని తొడిగెల సదానందరెడ్డి, కోకట్ మాధవరెడ్డి.. ప్రస్తుత అధ్యక్షుడు డాక్టర్ రాజశేఖర్ రెడ్డి వరకు ఎవరి హయాంలోనైనా ఏదో ఒక సమస్య పార్టీని ముందుకు సాగకుండా కళ్లెం వేస్తూ వచ్చిన విషయం తెలిసిందే. నాయకుల మధ్య సమన్వయ లోపం, సీనియర్ నాయకుల మధ్య విబేధాలు, నెలకొన్న గ్రూపు రాజకీయాలతో పార్టీ ప్రజలకు చేరువ కాలేకపోతోంది. వికారాబాద్ జిల్లాలో పార్టీలో నెలకొన్న అంతర్గత కుమ్ములాటలు సమసిపోయేందుకు పార్టీ రాష్ట్ర, జాతీయ నాయకులు

మిగతా 8వ పేజీలో...

నియామకాన్ని వ్యతిరేకిస్తున్న సీనియర్లు!

బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా రాజశేఖర్‌రెడ్డి నియామకాన్ని పార్టీ సీనియర్ నాయకులు చాలా వరకు వ్యతిరేకించారు. స్థానికుడు కాని వ్యక్తికి అధ్యక్ష పదవిని ఎలా కట్టబెడతారని, ఆయనను అధ్యక్ష పదవి నుంచి తప్పించాలని డిమాండ్ చేస్తూ వారు పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ముఖ్య నాయకులకు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. పార్టీ అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డితో తాము కలిసి పనిచేసేది లేదంటూ తేల్చి చెప్పారు. పార్టీ అధ్యక్షుడిగా నియామకమై ఆరు నెలలు గడుస్తున్నా ఆయనతో కలిసి పనిచేసేందుకు ముఖ్య నాయకులు ముందుకు రావడం లేదు. పార్టీ ఆదేశాల మేరకు జిల్లాలో చేపట్టాల్సిన కార్యక్రమాలకు జిల్లా అధ్యక్షుడిగా ఆయన ఇచ్చే పిలుపులకు కేడర్ నుంచి ఆశించిన స్థాయిలో స్పందన ఉండడం లేదు. సీనియర్ నాయకులతోపాటు కింది స్థాయి నాయకుల నుంచి కూడా స్పందన లేకపోవడం గమనార్హం.

ఎట్టకేలకు వేతనాలు విడుదల

» మార్చి, ఏప్రిల్ జీతాలు ఖాతాల్లో జమ
» పౌర గ్రంథాలయ శాఖ ఉద్యోగుల హర్షం

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి ప్రతినిధి): వేతన వెతలు! శీర్షికతో ప్రతీ నెల తప్పని ఎదురుచూపులు, పౌర గ్రంథాలయ శాఖ ఉద్యోగుల దయనీయ స్థితిపై ఆంధ్రజ్యోతిలో ఆదివారం ప్రచురితమైన కథనానికి ఆర్థికశాఖ ఉన్నతాధికారులు స్పందించారు. పౌర గ్రంథాలయ శాఖలో పనిచేస్తున్న అధికారులు, సిబ్బందితోపాటు పెన్షనర్లకు నెలనెలా వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని, రాష్ట్రంలో 13 జిల్లాల్లో మార్చి నెల వేతనంతోపాటు 32 జిల్లాల్లో ఏప్రిల్ నెల వేతనం చెల్లించాల్సి ఉందంటూ ప్రచురితమైన కథనానికి ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానియా స్పందించారు. సోమవారం మధ్యాహ్నం పౌర గ్రంథాలయ శాఖ అధికారులు, సిబ్బంది, పెన్షనర్ల ఖాతాల్లో పెండింగ్‌లో ఉన్న మార్చి, ఏప్రిల్ నెలల వేతనాలను జమ చేసేవిధంగా చర్యలు తీసుకున్నారు. పెండింగ్ వేతనాలు విడుదల కావడంపై గ్రంథాలయ అధికారులు, సిబ్బంది, పెన్షనర్లు సంతోషం వ్యక్తం చేశారు. తమ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంతోనే ఆర్థిక శాఖ ఉన్నతాధికారులు స్పందించి తమ వేతనాలు విడుదల చేశారంటూ వారు 'ఆంధ్రజ్యోతి'కి ధన్యవాదాలు తెలిపారు.



తాగుతున్నావని మందలించినందుకు..

మేడ్చల్‌లో నడి రోడ్డుపై వ్యక్తి దారుణ హత్య 7

బురదమయంగా మార్కెట్ యార్డు

పట్టించుకోని అధికారులు
ఇబ్బందులు పడుతున్న పరిగి పట్టణ ప్రజలు, రైతులు 7

సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టాలి



ప్రజావాణిలో దరఖాస్తులు స్వీకరిస్తున్న వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్ కలెక్టర్ ప్రతీక్ జైన్

వికారాబాద్/మేడ్చల్ ప్రతినిధి, మే 19 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు దృష్టి సారించాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజావాణిలో 119 దరఖాస్తులు వచ్చాయని, రెవెన్యూ సమస్యలతోపాటు హౌసింగ్, డీపీఓ, ఇరిగేషన్, సర్వేల్యాండ్ రికార్డు, పశు సంవర్థక డీఆర్‌డీవో(పెన్షన్), పోలీస్ శాఖలకు చెందిన అర్జీలు అందాయన్నారు. ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ లింగ్యానాయక్, సుధీర్, ఆర్డీఓ వాసుచంద్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ప్రజావాణికి 66 ఫిర్యాదులు

ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని మేడ్చల్ ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో లా ఆఫీసర్ చంద్రావతి, తహసీల్దార్ రాజేశ్వర్‌రెడ్డిలతో కలిసి ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వివిధ శాఖల్లో ప్రజా సమస్యలకు సత్వర పరిష్కారం దిశగా నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలు అందించే వినతులను సంబంధిత శాఖల జిల్లా అధికారులు తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు. వినతులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ ఆన్‌లైన్ పోర్టల్‌లో అప్లోడ్ చేయాలని సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో స్వీకరించిన దరఖాస్తులకు ప్రాధాన్యమిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలన్నారు. ప్రజావాణికి 66 ఫిర్యాదులు అందినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఫిర్యాదులు స్వీకరిస్తున్న మేడ్చల్ ఇన్‌చార్జి అదనపు కలెక్టర్ హరిప్రియ

మత్స్య శిక్షణ కేంద్రం ప్రారంభమెప్పుడో!

మేడ్చల్‌లో ఐదెకరాల్లో రూ. 6 కోట్లతో నిర్మాణం

భవన నిర్మాణం పూర్తయి ఏళ్లు గడుస్తున్నా నిరుపయోగం.. పట్టించుకోని అధికారులు, పాలకులు

మేడ్చల్ ప్రతినిధి, మే 19(ఆంధ్రజ్యోతి ప్రతినిధి): రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రాన్ని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా మేడ్చల్‌లో అన్ని హంగులతో నిర్మించి ఏళ్లు గడుస్తున్నా ప్రారంభోత్సవానికి నోచుకోవడం లేదు. మేడ్చల్ చెక్‌పోస్టు నుంచి మేడ్చల్‌కు వెళ్లే దారిలో జాతీయరహదారి పక్కన ఐదెకరాల్లో దాదాపు రూ.6 కోట్లతో రాష్ట్ర మత్స్య శాఖ శిక్షణ కేంద్రాన్ని నిర్మించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కాకినాడలో మాత్రమే రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రం ఉండేది. రాష్ట్రం విడిపోయిన తర్వాత మేడ్చల్‌లో తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రస్తుతం భవన నిర్మాణం పూర్తయి ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్నా అధికారులు పట్టించుకోకపోవడంతో ప్రారంభానికి నోచుకోవడం లేదు. మత్స్య శాఖ శిక్షణ కేంద్రంలో ఆడిటోరియం, ల్యాబ్ భవనం, అడ్మిన్ భవనాలను నిర్మించారు. శిక్షణ సమయంలో ఉండేందుకు హాస్టల్ భవనాన్ని కూడా నిర్మించారు. ఇందులో రాష్ట్రంలోని మత్స్య సంఘాల వారికి చేపల పెరుగుదల,

మిగతా 8వ పేజీలో...



మేడ్చల్‌లో నిర్మించిన రాష్ట్ర మత్స్య శిక్షణా కేంద్రం

సప్లిమెంటరీ పరీక్షలు పక్కాగా నిర్వహించాలి

జిల్లా నోడల్ అధికారి శంకర్

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఇంటర్మీడియట్ బోర్డు షెడ్యూల్ ప్రకారం మే 22 నుంచి 28 వరకు ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు జరుగనున్నాయని, ఈ పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎస్.శంకర్ అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చీఫ్ సూపరింటెండెంట్లు, అడిషనల్ చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు కస్టోడియన్లు, ఫ్లైయింగ్ స్క్వాడ్, సిట్టింగ్ స్క్వాడ్ సభ్యులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు రెండు సెషన్లలో జరుగుతుండటంతో ఆర్టీసీ రవాణా, నీటి సదుపాయాలు, మెడికల్ సిబ్బంది, నిరంతర విద్యుత్ సరఫరా వంటి ఏర్పాట్లు చేయాలని సూచించారు. జిల్లాలోని 20 పరీక్ష కేంద్రాల్లో మొత్తం 8,059 మంది విద్యార్థులు హాజరుకానున్నారన్నారు. సమావేశంలో జిల్లా పరీక్షల సమన్వయ కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, సత్తయ్య, ఫ్లయింగ్ స్క్వాడ్ మెంబర్ కుమారస్వామి, ప్రిన్సిపాళ్లు సురేశ్వరస్వామి, వెంకటేశ్వరరావు, సీఎస్‌లు, ఏసీఎస్‌లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు, కస్టోడియన్లు, ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ మెంబర్లు, అధ్యాపకులు పాల్గొన్నారు.

రోజూ వాన.. రైతన్న హైరానా

» తూకాలు వేయక అన్నదాతల అవస్థలు
» కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం నిల్వలు
» అంతారంలో పిడుగుపాటుకు ఎద్దు మృతి



ధారూరు: నాగారంలో ధాన్యం బస్తాలపై కప్పిన టార్పాలిన్లు

ధారూరు/తాండూరురూరల్, మే 19(ఆంధ్రజ్యోతి): రోజూ కురుస్తున్న వర్షాలు, మరోవైపు సక్రమంగా తూకాలు కాక కొనుగోలు కేంద్రాలలో ధాన్యం సంచులు తడిసి రైతన్నలు అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలోని నాగారం కొనుగోలు కేంద్రంలో ఆదివారం రాత్రి, సోమవారం కురిసిన వర్షానికి కొనుగోలు కేంద్రంలోని సంచులు తడిసి కొన్ని సంచులలో గింజలు మొలకెత్తుతున్నాయి. తడిసిన ధాన్యం సంచులను తిరిగి ఎండకు ఆరబోయాల్సి వస్తుందని రైతన్నలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కొనుగోలు కేంద్రంలో హమాలీల కొరతతో ధాన్యం కాంటాలు ఆలస్యమవుతున్నాయి.



పిడుగుపాటుకు మృతిచెందిన ఎద్దు

పొంగిపొర్లిన ధర్మాపూర్ వాగు

ఎగువ ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి మండల పరిధిలోని ధర్మాపూర్ వాగు ఉధృతంగా ప్రవహించింది. మున్నూర్‌సోమారం, కాచారం, ధర్మాపూర్, ఎబ్బనూర్ గ్రామాల్లో సోమవారం కురిసిన వర్షానికి ధర్మాపూర్ వాగులోకి వరద నీరు వచ్చి చేరటంతో వాగు వంతెన కింది నుంచి ఉధృతంగా ప్రవహించింది. అలాగే తాండూరు మండలం అంతారం గ్రామంలో భారీ వర్షానికి పిడుగుపడి ఓ ఎద్దు మృతి చెందింది. గ్రామానికి చెందిన బొడ్డె ప్రభాకర్ తన పశువుల్ని మేపేందుకు పెద్దచెరువు సమీపంలోకి తీసుకెళ్లాడు. సాయంత్రం ఒక్కసారిగా ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం మొదలైంది. అదేసమయంలో ఓ కాడెద్దుపై పిడుగు పడటంతో అక్కడికక్కడే మృతి చెందింది. ఎద్దు విలువ రూ.లక్ష ఉంటుందని, ప్రభుత్వమే ఆదుకోవాలని వేడుకున్నాడు.

గవర్నర్‌ను కలిసిన ఆచారి

ఆమనగల్లు,మే19(ఆంధ్రజ్యోతి): హరియాణ గవర్నర్ బండారు దత్తాత్రే యను సోమవారం ఎస్సీసీ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్‌లో ఆయనను నాయకులతో ఆచారి కలిసి శాలువాలతో సత్కరించారు.


దత్తాత్రేయను సన్మానించిన ఆచారి

పథకాల అమల్లో తెలంగాణ అగ్రస్థానం

ఆమనగల్లు, మే 19(ఆంధ్రజ్యోతి): పథకాల అమలు, శాంతి భద్రతల పరిరక్షణ, ఉద్యోగాల కల్పన, పేదరిక నిర్మూలనలో తెలంగాణ ప్రభుత్వం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రతీ పేదకుటుంబాలకు మేలు జరుగుతోందన్నారు. ఆమనగల్లు, కడ్తాల్, మాడుగుల మండలాల్లో సోమవారం ఎమ్మెల్యే పర్యటించి అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆలయాల్లో కల్యాణ ఉత్సవాలు, పూజల్లో పాల్గొన్నారు. అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్టు తెలిపారు. సూదిని కొండల్‌రెడ్డి, బట్టు కిషన్‌రెడ్డి, బాలాజీసింగ్, బొజ్జ సాయిరెడ్డి, యాచారం వెంకటేశ్వర్లుగౌడ్, దళపతిగౌడ్, తిరుపతిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జంగయ్య, జగన్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే నారాయణరెడ్డి

ప్రతీ ఒక్కరు దైవచింతన అలవర్చుకోవాలి

మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు, మే 19(ఆంధ్రజ్యోతి): ప్రతీ ఒక్క దైవచింతన అలవర్చుకొని ముందుకు సాగాలని మహేశ్వరం ఎమ్మెల్యే సబితారెడ్డి అన్నారు. పులిమామిడిలో నిర్మించిన ఎల్లమ్మ ఆలయం, బొడ్రాయి ప్రతిష్ఠ మహోత్సవాల్లో సోమవారం మాజీ ఎమ్మెల్యే కృష్ణారెడ్డితో కలిసి పాల్గొని పూజలు చేశారు. గ్రామంలో నాలుగు రోజులు భక్తిశ్రద్ధలతో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు నిర్వహించిన గ్రామస్తులను అభినందించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు సంధ్యాదామోదర్‌గౌడ్, దేవి పాండుగౌడ్, అనితాశ్రీనివాస్, అంజయ్యగౌడ్, అంజిరెడ్డి, రమేష్, పాండురంగారెడ్డి, వెంకట్‌రెడ్డి, కె.సుధాకర్‌రెడ్డి, భూంరెడ్డి, కృష్ణారెడ్డి, కె.చెన్నారెడ్డి, రఘునందన్, నర్సింహ, తాళ్ల నరేందర్, సాలయ్య తదితరులు పాల్గొన్నారు.


పులిమామిడిలో బొడ్రాయికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే సబితారెడ్డి


కల్యాణోత్సవంలో నాయకులు, భక్తులు


పూజల్లో ఉప్పల వెంకటేశ్

కనులపండువగా బీరప్పస్వామి కల్యాణోత్సవం

ఆమనగల్లు: మాడ్గుల మండలం ఆర్కపల్లిలో బీరప్పస్వామి-కామరావతిదేవిల కల్యాణాన్ని సోమవారం కనులపండుగగా నిర్వహించారు. కార్యక్రమానికి రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. కురుమ కుల పెద్దలు స్వామివారల కల్యాణాన్ని జరిపించారు. కార్యక్రమంలో నాయకులు రాజవర్ధన్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, తిరుమల్‌రెడ్డి, జంగయ్యగౌడ్, అనిల్‌కుమార్, పవన్ కుమార్‌రెడ్డి, యాదిరెడ్డి, మాలతికృష్ణారెడ్డి, వెంకటయ్యగౌడ్, తిరుపతిరెడ్డి, శేఖర్, రామాంజనేయులు, జంగయ్య పాల్గొన్నారు.

లక్ష్మీనృసింహస్వామి బ్రహ్మోత్సవాలు

తలకొండపల్లి: తలకొండపల్లిలోని లక్ష్మీనరసింహస్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. రెండు రోజులు ఉత్సవాలను నిర్వహిస్తారు. ఆలయ కమిటీ, మాజీ జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్-మంజుల దంపతుల ఆధ్వర్యంలో భక్తులకు వసతులు ఏర్పాటు చేశారు. మొదటిరోజు అభిషేకం, అగ్ని ప్రతిష్ఠ, స్వస్తివాచన పూజలు నిర్వహించారు. నేడు స్వామివారి పరిణయోత్సవానికి ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలంగౌడ్, గోపాల్‌నాయక్, లలితజ్యోత్తయ్య, జగతయ్య, అర్చకులు మురళీధర్‌శర్మ, శ్రీనివాసశర్మ పాల్గొన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

● ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

కోట్‌పల్లి, మే 19 (ఆంధ్రజ్యోతి): పార్టీ బలోపేతానికి ప్రతీఒక్కరు కృషి చేయాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో 30ఫీట్ల బీజేపీ జెండాను సోమవారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. టూరిజం అభివృద్ధికి కోట్‌పల్లి ప్రాజెక్టుకు రూ.10కోట్ల నిధులు కేటాయించినట్లు తెలిపారు. గతంలో గ్రామాల అభివృద్ధిలో కేంద్ర ప్రభుత్వం నిధులే అధికంగా ఉన్నాయని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో సీసీరోడ్లు నిర్మించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి మరింత కృషి చేస్తామన్నారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ కోసం కృషిచేసి సత్తా చాటాలన్నారు. భారత్‌పై పాకిస్తాన్ చేసిన దాడి నాలుగు రోజుల్లోనే తిప్పికొట్టి బదులిచ్చిన ఘనత బీజేపీదని గుర్తుచేశారు. అనంతరం బార్వాద్‌లో భూలక్ష్మమ్మ అమ్మవారి ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి, అసెంబ్లీ కోఆర్డినేటర్ వడ్ల నందు, మండల అధ్యక్షుడు శివకుమార్, సీనియర్ నాయకులు పతంగే పాండు, మాజీ మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, నాయకులు నరేందర్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజు పాల్గొన్నారు.


జెండా ఎగరవేసిన ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

అక్రమ పట్టాలు రద్దు చేయాలి

- రెవెన్యూ సదస్సులో మంత్రికి ఫిర్యాదు

ధారూరు, మే19(ఆంధ్రజ్యోతి): ముత్తాతల కాలం నుంచి కాస్తులో ఉండి సాగు చేసుకుంటున్న వ్యవసాయ భూములను అక్రమంగా పట్టా చేసుకున్నారని, విచారణ జరిపి ఈ పట్టాలను రద్దు చేయాలని మండలంలోని నాగసముందర్ గ్రామ రైతులు రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డికి సోమవారం ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదును గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో అధికారులకు అందజేశారు. ధరణిని ఆసరాగా చేసుకుని గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొంతమంది బీఆర్ఎస్ నాయకులు రెవెన్యూ అధికారులపై ఒత్తిడి తీసుకువచ్చి అక్రమంగా ఈ భూములను రిజిస్ట్రేషన్ చేసుకుని పట్టాలు పొందారని వారు వివరించారు. విచారణ జరిపి తమకు భూయాజమాన్య హక్కులు కల్పించి న్యాయం చేయాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు.

పశువులను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు

● ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు

యాచారం, మే 19(ఆంధ్రజ్యోతి): పశువులను అక్రమ రవాణా చేస్తే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవీ రాజు హెచ్చరించారు. సోమవారం మాల్‌లో చెక్‌పోస్టును తనిఖీ చేశారు. పశువులను అక్రమంగా రవాణా చేసే వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. అనంతరం నల్లవెల్లిలో ప్రజలను కలిసి వారి ఇబ్బందులను తెలుసుకున్నారు. అపరిచిత వ్యక్తులు కన్పిస్తే 100కు కాల్ చేయాలన్నారు. ద్విచక్రవాహనాదారులు హెల్మెట్ తప్పక ధరించాలన్నారు. చైన్‌స్నాచర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని మహిళలకు సూచించారు. ఆయన వెంట సీఐ నందీశ్వర్‌రెడ్డి, ఎస్సై మధు ఉన్నారు.

దేశ రక్షణకు యువత వెన్నంటి ఉండాలి

కులకచర్ల, మే 19 (ఆంధ్రజ్యోతి): దేశ రక్షణకు యువత వెన్నంటి ఉండాలని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత కార్యకారిని సదస్యులు అన్నదానం సుబ్రహ్మణ్యం అన్నారు. స్థానిక వివేకానంద కళాశాల ఆవరణలో ఐదు రోజులుగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా సోమవారం వీధుల మీదుగా ఆర్ఎస్ఎస్ కార్యకర్తలు రూట్‌మార్చ్ నిర్వహించారు. భారత్ మాతాకీ జై అంటూ నినాదాలు చేశారు. సాయంత్రం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ స్థాపించి 100 సంవత్సరాలు పూర్తయిందని అందులో భాగంగా ప్రతీ గ్రామంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అంటరాని తనం నిర్మూలన, ప్లాస్టిక్ నిషేధంపై ప్రజలకు అవగాహన కల్పించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘ చాలక్ గోవర్ధన్‌రెడ్డి, జిల్లా కార్యవాహ సంగమేశ్వర్, శేరి రాంరెడ్డి తదిరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికుడిపై దాడి

మోమిన్‌పేట్, మే 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కేసారంలో శనివారం గ్రామ పంచాయతీ కార్మికుడు లక్ష్మీగారి నర్సింహులుపై అదే గ్రామానికి చెందిన ముగ్గురు విచక్షణ రహితంగా దాడి చేశారు. పంచాయతీ కార్మికులు రోజు మాదిరిగా శనివారం పరిశుభ్రత పనులు నిర్వహిస్తున్నారు. మురుగు కాల్వల్లో దోమల నివారణ కోసం బ్లీచింగ్ పౌడర్ చల్లుతుండగా డప్పు దిలీప్‌కుమార్ గ్రామ పంచాయతీలోకి వచ్చి బ్లీచింగ్ పౌడర్ ఇవ్వాలని కోరాడు. దీంతో నర్సింహులు బ్లీచింగ్ పౌడర్ ఇప్పుడు లేదని తెలిపాడు. దీంతో దిలీప్‌కుమార్ దుర్భాషలాడుతూ నర్సింహులుపై దాడి చేశాడు. పంచాయతీ కార్యదర్శి రవి ఇద్దరిని సముదాయించి అక్కడి నుంచి పంపించాడు. ఈ క్రమంలో దిలీప్‌కుమార్ తమ్ముడు డప్పు సుకుమార్ అటుగా వచ్చి జరిగిన విషయాన్ని తెలుసుకుని ఆగ్రహంతో నర్సింహులు దగ్గరికి వెళ్లి మాట్లాడుదామని చెప్పి దాడిచేశాడు. గమనించిన దిలీప్‌కుమార్ కుమారుడుతో కలిసి ముగ్గురూ నర్సింహులుపై విచక్షణా రహితంగా దాడి చేశారు. దీంతో స్పృహ కోల్పోయిన నర్సింహులును కుటుంబ సభ్యులు ఆస్పత్రికి తరలించారు. అనంతరం పోలీస్‌స్టేషన్‌కు వెళ్లి ముగ్గురిపై ఫిర్యాదు చేశారు. వైద్యులు ఎంఆర్ఐ స్కానింగ్ తీయాలని తెలపడంతో సంగారెడ్డి ఆస్పత్రికి తీసుకెళ్లారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

క్రీడాకారులను ప్రోత్సహించాలి


బహుమతులు అందజేస్తున్న గోలి శ్రీనివాస్‌రెడ్డి

ఆమనగల్లు, మే 19(ఆంధ్రజ్యోతి): క్రీడాకారులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునందిస్తూ వివిధ స్థాయిల్లో రాణించేలా చూడాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. నల్లచెరువులో శ్రీరెడ్డి నర్సింహారెడ్డి జ్ఞాపకార్థం వారి కుమారులు పెద్దారెడ్డి, కృష్ణారెడ్డి, తిరుపతిరెడ్డి నిర్వహించిన క్రికెట్ టోర్నీ సోమవారం ముగిసింది. 4టీంలు పాల్గొన్నాయి. కార్యక్రమానికి గోలి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై సాయిటీంకు మొదటి బహుమతి రూ.10,016, రన్నర్స్ మల్లేశ్ టీంకు రూ.7,016, క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతి రూ.10వేలు అందజేశారు. విద్యార్థులు, యువత క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మాడ్గుల మండల అధ్యక్షుడు జైపాల్‌రెడ్డి, ప్యాక్స్ చైర్మన్ తిరుమల్‌రెడ్డి, నాయకులు జంగయ్యగౌడ్, మాలతి కృష్ణారెడ్డి, యాదిరెడ్డి, అనిల్‌కుమార్, పవన్‌కుమార్‌రెడ్డి, వెంకటయ్య గౌడ్, తిరుపతిరెడ్డి, రామాంజనేయులు, జంగయ్య, శేఖర్ పాల్గొన్నారు.


శివాలయంలో పూజలు చేస్తున్న ఎంపీ అరుణ

సనాతన ధర్మాన్ని కాపాడుకుందాం

షాద్‌నగర్‌రూరల్, మే19(ఆంధ్రజ్యోతి): సనాతన ధర్మాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని ఎంపీ డీకే.అరుణ అన్నారు. ఫరూఖ్‌నగర్ మండలం వెలిజర్లలో సోమవారం శివాలయ పునర్నిర్మాణం, ధ్వజస్తంభం, బొడ్రాయి ప్రతిష్ఠ కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. శివాలయాన్ని తిరిగి నిర్మించుకోవడం గొప్ప విషయమన్నారు. గ్రామానికి బొడ్రాయి మూలమని, దాని వైశిష్ట్యాన్ని కాపాడుకోవాలన్నారు. అందె బాబయ్య, విష్ణువర్ధన్‌రెడ్డి, మచ్చ సుధాకర్ రావు, హరిభూషణ్, మురళి, చెట్ల వెంకటేశ్, లష్కర్‌నాయక్, మోహన్, రంగయ్యగౌడ్ ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎంపీ అరుణ

షాద్‌నగర్ అర్బన్: షాద్‌నగర్‌లో ఈనెల 22న నిర్వహించే వీరహనుమాన్ విజయ యాత్ర పోస్టర్‌ను సోమవారం ఎంపీ డీకే అరుణ ఆవిష్కరించారు. విశ్వహిందు పరిషత్, బజరంగ్‌దళ్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 4గంటలకు స్థానిక శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయం నుంచి హనుమాన్ యాత్ర ప్రారంభమవుతుందని నిర్వహణ కమిటీ సభ్యుడు చెట్ల వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, దుశ్యంత్‌రెడ్డి, మచ్చ సుధాకర్‌రావు తదితరులు పాల్గొన్నారు.



సీఎం రేవంత్‌రెడ్డికి ఫొటోను బహూకరిస్తున్న అప్పం రాఘవ

సీఎంకు పెయింటింగ్ బహూకరణ

ఆమనగల్లు, మే 19(ఆంధ్రజ్యోతి): ఆమనగల్లుకు చెందిన చిత్రకారుడు అప్పం రాఘవ గోల్కొండ కోట పెయింటింగ్ చిత్రాన్ని సీఎం రేవంత్‌రెడ్డికి బహూకరించారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి, రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్యుడు బాలాజీసింగ్‌లతో కలిసి కొండారెడ్డిపల్లిలో రేవంత్‌రెడ్డిని ఆయన నివాసంలో రాఘవ మర్యాదపూర్వకంగా కలిశారు. తాను చిత్రీకరించిన గోల్కొండ కోట ఫొటోను బహూకరించి సత్కరించారు. రాష్ట్రంలో చిత్రకారుల సమస్యలను సీఎంకు వివరించారు. అర్హులైన నిరుపేద చిత్రకారులకు ప్రభుత్వ పథకాల్లో, ఇందిరమ్మ ఇళ్లలో అవకాశం కల్పించాలని కోరగా సానుకూలంగా స్పందించినట్లు రాఘవ తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు భాస్కర్‌రెడ్డి, అప్పం శ్రీను, ఆసిఫ్‌అలీ, రూపం వెంకట్‌రెడ్డి, ఆనంద్, సురేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో పాల్గొన్న జేఏసీ నాయకులు

మండల సాధన పోరాటం ఉధృతం

తలకొండపల్లి, మే19(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రం ఏర్పాటు కోసం గట్టిప్పలపల్లి వాసులు పోరాటాన్ని ఉధృతం చేశారు. మండలంలోని గట్టిప్పలపల్లిని మండల కేంద్రంగా చేయాలని జేఏసీ ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు సోమవారానికి 204వ రోజుకు చేరాయి. మండల కేంద్రం ఏర్పాటు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరిస్తామని జేఏసీ నాయకులు ప్రకటించారు. ఎంపీ మల్లు రవి, ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డిలు చొరవ తీసుకొని మండల కేంద్రం ఏర్పాటు చేయించాలని కోరారు. 11 పంచాయతీలను కలిపి మండలంగా ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీక్షలో నాయకులు అశోక్‌గౌడ్, వెంకటయ్య, చంద్రశేఖర్‌రెడ్డి, ఆంజనేయులు, శరత్‌చంద్ర, ఖలీం, పాషా, యాదయ్య, చంద్రయ్య, జంగయ్య, ఇసాక్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన నాయకులు

ఆమనగల్లు, మే19(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వ ప్రారంభిస్తున్న ఇందిర గిరి సౌర జల వికాస పథకం ప్రారంభం సందర్భంగా నాగర్‌కర్నూల్ పరిధి మాచారంలో నిర్వహించిన సీఎం రేవంత్‌రెడ్డి సభకు ఆమనగల్లు పట్టణం నుంచి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు. కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో చెంచు, గిరిజన నేతలు సభకు బయల్దేరారు. హైదరాబాద్-శ్రీశైలం రహదారిపై జిల్లా నాయకుడు మండ్లీ రాములు జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్, మాడ్గుల మండలాల నాయకులు సీఎంను కొండారెడ్డిపల్లిలోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. సభకు తరలినవారిలో పీసీసీ కార్యదర్శి సూదిని రాంరెడ్డి, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్‌గౌడ్, మాజీ జెడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, డీసీసీ అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ చైర్‌పర్సన్ యాట గీతనర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పురుషోత్తంరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జగన్, బిచ్యానాయక్, మానయ్య, ఫరీద్, షాబుద్దీన్, రాఘవేందర్, హీరాసింగ్, వెంకటేశ్వర్లుగౌడ్, లక్ష్మణ్ తదితరులు ఉన్నారు.

బీజేపీ బలోపేతానికి కృషి చేయాలి

తలకొండపల్లి, మే 19(ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకుపోయి పార్టీ బలోపేతానికి కృషిచేయాలని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ దుర్గాప్రసాద్, బీజేపీ కల్వకుర్తి నియోజకవర్గ కో-కన్వీనర్ గోరటి నర్సింహలు అన్నారు. మోదీ నాయకత్వంలో భారత్ తిరుగులేని శక్తిగా తయారైందన్నారు. తలకొండపల్లిలో సోమవారం బీజేపీ మండల అధ్యక్షుడు తిరుమణి రవిగౌడ్ ఆధ్వర్యంలో బీజేపీ నాయకుల సమావేశం నిర్వహించారు. నాయకులు మాట్లాడుతూ.. బీజేపీ నాయకులు, కార్యకర్తలు ప్రజాసమస్యలపై ఎప్పటికప్పుడు పోరాడుతూ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శానమోని పాండు, బక్కి కుమార్, పద్మఅనిల్, పాండు, రాజు, శేఖర్‌రెడ్డి, గెల్వలయ్య, శ్రీకాంత్‌గౌడ్, మహేశ్, శ్రీశైలం, మల్లేశ్, శ్రీనివాసచారి, కృష్ణవేణి, విజయమ్మ పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న హరివర్ధన్‌రెడ్డి

రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలి

మేడ్చల్ టౌన్, మే 19 (ఆంధ్రజ్యోతి) ధాన్యం కొనుగోలు కేంద్రాలకు ధాన్యం తీసుకొచ్చే రైతులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్‌రెడ్డి అన్నారు. ఆయన సోమవారం మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని పూడూరు రైతుసహకార సంఘంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి అధికారులతో మాట్లాడారు. రైతులకు గిట్టుబాటు ధర లభించాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి రైతుల వద్ద నుంచి వడ్లను సేకరిస్తుందన్నారు. రైతులకు బస్తాలు పంపిణీ చేయడంతో పాటు, ధాన్యం వెంటవెంటనే కొనుగోలు చేసి పంపాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, ప్రకాశ్‌రెడ్డి, కౌడె మహేష్ పాల్గొన్నారు.



శివాలయం పునర్నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న గ్రామస్తులు

ఆధ్యాత్మికతతో ప్రజల్లో ఐక్యత

షాబాద్, మే 19(ఆంధ్రజ్యోతి): ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామాల్లో ఐక్యత వెల్లివిరుస్తుందని, స్నేహభావం పెంపొందుతుందని రాష్ట్ర హాకీ చైర్మన్ కొండ విజయ్‌కుమార్ అన్నారు. సోమవారం షాబాద్ శివాలయంలో అభిషేకం చేసి, పునర్నిర్మాణానికి గ్రామస్తులతో కలిసి భూమి పూజ చేశారు. ఆలయ నిర్మాణానికి రూ.40లక్షల వరకు ఖర్చు అవుతుందని నిర్ణయించారు. శివాలయం పునర్నిర్మాణానికి కృషి చేస్తామని గ్రామస్తులు అన్నారు. దాతలు ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో శ్రీనుపంతులు, తమ్మలి రవీందర్, కల్వకోల్ వెంకట్‌యాదవ్, రాజేందర్‌గౌడ్, లింగప్ప, శ్రీకరప్ప, దర్పల్లి రవీందర్‌గౌడ్, రాహుల్‌గుప్తా, దండు మదన్‌గుప్తా, విశ్వనాథంగుప్తా, కృష్ణగుప్తా, సత్యనారాయణ, మల్లికార్జున్, రజనీకాంత్, వెంకటయ్య, చంద్రయ్య, అశోక్, సత్యం, శివలింగంగౌడ్, కె.శ్రీను, రమేశ్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు.

అయ్యో.. అని చేరదీస్తే అంతమొందించాడు

మహిళ హత్య కేసు మిస్టరీని ఛేదించిన మేడ్చల్ పోలీసులు.. వివరాలు వెల్లడించిన డీసీపీ కోటిరెడ్డి

మేడ్చల్ టౌన్, మే 19 (ఆంధ్రజ్యోతి): ఈనెల 16వ తేదీన మేడ్చల్ మున్సిపల్ పరిధిలోని అత్వెల్లి ముస్లి బస్తీలో ఓమహిళ దారుణంగా హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ హత్య కేసుకు సంబంధించిన మిస్టరీని పోలీసులు ఛేదించారు. మేడ్చల్ డీసీపీ కోటిరెడ్డి సోమవారం మేడ్చల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. వికారాబాద్‌కు చెందిన లక్ష్మి ఉపాధి కోసం గత కొద్ది రోజులుగా అత్వెల్లి గ్రామంలో స్థిరపడి ఓవైన్‌షాపులో స్వీపర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తోంది. గతంలో లక్ష్మి పటాన్‌చెరు మున్సిపల్‌లో పారిశుధ్యం పనిచేసే వేళ లావణ్య అనే మహిళతో పరిచయం ఏర్పడింది. అనంతరం లక్ష్మి, లావణ్య పని మానేశారు. లావణ్య తన కొడుకు రాకేష్‌తో కలిసి నగరంలోని సైదాబాద్‌లో నివాసముంటోంది. రాకేష్ వ్యసనాలకు అలవాటుపడి జులాయిగా తిరుగుతుండటంతో తన కొడుకుకు పని ఇప్పించాలని లావణ్య తన స్నేహితురాలు లక్ష్మిని కోరింది. ఆమే రాకేష్‌ను తీసుకొని అత్వెల్లిలోని తన ఇంటికి రమ్మని లక్ష్మి చెప్పింది. దీంతో 15వ తేదీన లావణ్య తన కొడుకుతో లక్ష్మి ఇంటికి వెళ్లింది.



వివరాలు వెల్లడిస్తున్న డీసీపీ కోటిరెడ్డి

అక్కడ ముగ్గురూ కలిసి కల్లు సేవించారు. అనంతరం రాకేష్‌ను మరుసటిరోజు పనిలో పెట్టిస్తానని లక్ష్మి అనడంతో లావణ్య తన కొడుకును అక్కడే వదిలేసి నగరంలోని సైదాబాద్‌కు బయల్దేరింది. అనంతరం రాకేష్, లక్ష్మి ఇద్దరూ కలిసి కల్లు సేవించగా కొద్ది సేపటికి లక్ష్మి నిద్రలోకి జారుకుంది. అదే అదనుగా రాకేష్ ఇంట్లోని వంట గదిలో ఉన్న కత్తితో లక్ష్మి మెడ కోసి హత్య చేశాడు. అనంతరం ఆమె ధరించిన చెవికమ్మల కోసం చెవులను, ముక్కు పుడక కోసం ముక్కును కోసి ఆమెను హతమార్చాడు. అనంతరం శవం గుర్తు పట్టకుండా చేయాలన్న ఉద్దేశంతో ఇంట్లో ఉన్న దుస్తులన్నింటినీ ఆమె మృతదేహంపై వేసి నిప్పంటించి అక్కడి నుంచి పరారయ్యాడు.

హత్యకు ప్రేరేపించిన పరిస్థితులివే?

నగలను దొంగలించాలన్న ఉద్దేశంతో రాకేష్ హత్యకు పాల్పడినట్లు పోలీసులు తేల్చారు. లక్ష్మి చెవులకు ధరించిన బంగారు కమ్మలు, బంగారు ముక్కుపుడకతో పాటు కాళ్లకు ధరించిన వెండి పట్టీలు, చేతికి పెట్టుకున్న వెండి బ్రాస్‌లేట్, చేతి ఉంగరం విలువ దాదాపు రూ.50వేల వరకు ఉంటుందని డీసీపీ వివరించారు. స్నేహితురాలికి మేలుచేసే ఉద్దేశంతో లక్ష్మి చేసిన ప్రయత్నం చివరికి ఆమె ప్రాణాలు తీసిందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటన జరిగిన రెండురోజుల్లోనే కేసు మిస్టరీని ఛేదించి నిందితుడిని అదుపులోకి తీసుకోవడం పట్ల మేడ్చల్ సీఐ సత్యనారాయణ, డీఐ సుధీర్ కృష్ణను డీసీపీ అభినందించారు.

బురదమయంగా మార్కెట్ యార్డు

- పట్టించుకోని అధికారులు
- ఇబ్బందులు పడుతున్న రైతులు, వ్యాపారులు



బురదమయంగా పరిగి మార్కెట్

పరిగి, మే 19 (ఆంధ్రజ్యోతి): పరిగి వ్యవసాయ మార్కెట్ యార్డు చిన్నపాటి వర్షానికే బురదమయంగా మారింది. చిరుజల్లులు కురిస్తే చాలు ఎక్కడినీరు అక్కడే నిలుస్తోంది. ధాన్యం క్రయ, విక్రయాలు జరిగే ప్రాంతాల్లోనే నీరు నిలుస్తుండడంతో అటు వ్యాపారులు, ఇటు రైతులు నానాఇబ్బందులు పడుతున్నారు. రైతులు తీసుకొచ్చే ధాన్యం బస్తాలు కూడా నిలువచేయని విధంగా ఉందని రైతులు వాపోతున్నారు. నీరునిలిచి దుర్గంధభరితంగా మారి దుర్వాసన వెదజల్లుతోందని వాపోతున్నారు. మార్కెటింగ్ అధికారులు, వ్యాపారుల దృష్టికి తీసుకెళ్లినా వారు పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించిన మార్కెట్‌యార్డులో సమస్యలు పరిష్కరించాలని కోరుతున్నారు.

నీరు నిలకుండా చర్యలు తీసుకుంటాం



నీరు నిలుస్తున్న విషయం వాస్తవమే. మార్కెట్ యార్డులో నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటాం. రైతులు, వ్యాపారులు ఇబ్బందులు గురికాకుండా చూస్తాం. త్వరలో అభివృద్ధి పనులు చేపడతాం.

- బి.పరశురాంరెడ్డి, ఏఎంసీ చైర్మన్, పరిగి

బిడ్డ అడ్డం తిరిగిందని 'గాంధీ'కి రెఫర్

- అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీబిడ్డ క్షేమం
- ఘట్‌కేసర్ ఆస్పత్రి వైద్యుల నిర్వాకం

ఘట్‌కేసర్, మే 19 (ఆంధ్రజ్యోతి): పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓమహిళకు అంబులెన్స్ సిబ్బంది పురుడు పోసి ఔరా అనిపించారు. చర్లపల్లిలోని ఇందిరానగర్ కాలనీలో నివాసముండే శివరాత్రి లక్ష్మి నిండు గర్భిణి. సోమవారం లక్ష్మికి పురిటినొప్పులు రావడంతో ప్రసూతికి కుటుంబ సభ్యులు ఘట్‌కేసర్‌లోని ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చారు. ఇక్కడ పరీక్షించిన వైద్యులు బిడ్డ అడ్డం తిరిగిందని వెంటనే గాంధీ ఆస్పత్రికి వెళ్లాలని సూచించారు. చేసేదిలేక అంబులెన్స్‌కు సమాచారం అందించారు. వెంటనే వచ్చిన 108సిబ్బంది లక్ష్మిని గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో నారపల్లి వద్దకు రాగానే ఆమెకు పురిటి నొప్పులు తీవ్రమయ్యాయి. దీంతో అప్రమత్తమైన 108సిబ్బంది టెక్నీషియన్ కనకయ్య, పైలెట్ భద్రునాయక్‌లు వాహనాన్ని రోడ్డుపక్కన నిలిపి ఆమెకు పురుడు పోశారు. ఈకాన్పులో లక్ష్మి పండంటి మగబిడ్డకు జన్మనిచ్చింది. పురుడు పోసిన అనంతరం తల్లీబిడ్డను తిరిగి చికిత్స నిమిత్తం ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. తల్లీబిడ్డ క్షేమంగా ఉండటంతో 108 సిబ్బందికి కుటుంబసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కాగా ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రి వైద్యులు, సిబ్బంది ఇష్టానూ సారంగా వ్యవహరిస్తూ పలు కేసులను గాంధీ ఆస్పత్రికి రెఫర్ చేస్తూ కాలం వెళ్ల దీస్తున్నారని పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వాసుపత్రి వైద్యులు చేయలేని పనిని 108 సిబ్బంది చేశారంటే ఘట్‌కేసర్ ప్రభుత్వాసుపత్రి వైద్యుల పనితీరు ఎంటో అర్థం చేసుకోవచ్చు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించి ఘట్‌కేసర్ ప్రభుత్వాసుత్రి వైద్యులతీరుపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.



108లో జన్మించిన శిశువు



ఘనంగా రుద్రాభిషేకం

కీసర, మే 19(ఆంధ్రజ్యోతి): కీసరగుట్టలోని శ్రీ భవాని శివదుర్గ సమేత శ్రీ రామలింగేశ్వర స్వామికి శ్రీ మహాన్యాస పూర్వక రుద్రాభిషేకం ఘనంగా నిర్వహించారు. సోమవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి స్వామివారిని దర్శించుకొని అభిషేకాలు, అర్చనలు చేశారు. నిత్య సేవల్లో భాగంగా ఆలయ ఆవరణలో పల్లకీ సేవ నిర్వహించారు.

నైపుణ్యాభివృద్ధిలో విద్యార్థులకు ఉచిత శిక్షణ

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో, కళాశాలలో చదువుతున్న చదువు పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులకు ఉపాధి కల్పనే లక్ష్యంగా నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు మోమిన్‌పేట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉషాకిరణ్ ఒక ప్రకటనలో తెలిపారు. సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కార్యదర్శి అలుగు వర్షిణీ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఉన్నతి ఫౌండేషన్ సహకారంతో 18 నుండి 25 సంవత్సరాలు వయసు కలిగిన ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఈ అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు.జూన్ మాసంలో రాష్ట్ర వ్యాప్తంగా 239 సాంఘిక సంక్షేమ గురుకుల విద్యార్థులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు పదవ తరగతి, ఇంటర్మీడియట్, ఐటీఐ, పాలిటెక్నిక్, డిగ్రీ పూర్తి చేసిన, డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులతో పాటు చదువు మధ్యలో మానేసిన వారూ ఈ శిక్షణకు అర్హులన్నారు. శిక్షణకు హాజరయ్యే విద్యార్థులు మోమిన్‌పేట గురుకుల పాఠశాల, కళాశాలలో ఈ నెల 22వరకు తమ పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, మరిన్ని వివరాలకు పాఠశాలలో సంప్రదించాలని సూచించారు.

శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

శంకర్‌పల్లి, మే 19(ఆంధ్రజ్యోతి): వేసవి శిక్షణ శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఈవో అక్బర్ అన్నారు. మోకిలతండా పాఠశాలలో నిర్వహిస్తున్న వేసవి శిబిరాన్ని సోమవారం ఆయన సందర్శించారు. విద్యార్థుల్లో పఠనాశక్తి, చిత్రలేఖనం, యోగ-ధ్యానం, డ్రాయింగ్, పెయింటింగ్, చేతిరాత అంశాల్లో నైపుణ్యం పెంపొందిస్తామని తెలిపారు. చేతిరాత నోటు పుస్తకాలను అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆశీర్వాదం, రాములు ఉన్నారు.

ఐటీఐ కళాశాల అభివృద్ధికి కృషి

ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి



కండ్లపల్లిలో రోడ్డును ప్రారంభిస్తున్న ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి

వికారాబాద్/పూడూరు, మే 19 (ఆంధ్రజ్యోతి): యూనియన్ స్కిల్ డెవలప్‌మెంట్ మినిస్టర్ జయంత్ చౌదరి ఆదేశాల మేరకు చేవెళ్ల పార్లమెంట్ సభ్యుడే కొండ విశ్వేశ్వర్ రెడ్డి సోమవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఐటీఐ కళాశాలను సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని అవసరమైన వసతుల కల్పనకు తన వంతు సహకారం అందిస్తానన్నారు. .కార్యక్రమంలో బీజేపీ వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు డా.కొప్పుల రాజశేఖర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, డీఆర్‌యూసీసీ మెంబర్ నరోత్తం రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు యాస్కి శిరీష, బీజేవైఎం ఆఫీస్ సెక్రటరీ వెంకట్, నాయకులు గడిగే శివరాజు, సుధాకర్ ఆచారి, రాఘవేందర్, శ్రీనివాస్, విజయ్, వినయ్ పాల్గొన్నారు. అలాగే పూడూరు మండలం కండ్లపల్లి గ్రామంలో ఎంపీ నిధులతో నిర్మించిన రోడ్డును ఎంపీ విశ్వేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు మిట్ట పరమేశ్వర్‌రెడ్డి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యుడు, ఓబీసీ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మల్లేష్ పటేల్, పూడూరు మండల అధ్యక్షుడు తుంపల్లి రాఘవేందర్, జిల్లా అధికార ప్రతినిధి రవీందర్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటన్న, అనిల్, శ్రీశైలం, కృష్ణాచారి, మండల ఉపాధ్యక్షుడు నర్సింహులు పాల్గొన్నారు.

నేటి నుంచి ఉపాధ్యాయులకు శిక్షణ

మేడ్చల్ ప్రతినిధి, మే 19(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలోని ఉపాధ్యాయులకు మంగళవారం నుంచి ఐదు రోజుల పాటు 24వ తేదీ వరకు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాధికారి విజయకుమారి తెలిపారు. ఐదు అంశాలపై ఉపాధ్యాయులకు శిక్షణ ఉంటుందని, జిల్లాలో రెండు సెంటర్లలో జిల్లా స్థాయి శిక్షణ, 15 సెంటర్లలో మండల స్థాయి శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. దీనికోసం జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాట్లు పూర్తి చేశామని, రోజుకో సబ్జెక్ట్‌పై శిక్షణ ఉంటుందని తెలిపారు. డిజిటల్ ఎడ్యుకేషన్, లైఫ్ స్కిల్స్, ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్, కంటెంట్ ఎన్రిచ్‌మెంట్, లెర్నింగ్ అవుట్ కమ్స్ అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సాంకేతిక రంగంలో మార్పులకనుగుణంగా శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేశారు. జిల్లా స్థాయి శిక్షణ తరగతులు నాచారంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్, జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో నిర్వహించనున్నారు. ఇందులో గెజిటెడ్ హెడ్ మాస్టర్లు, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ బయోలాజికల్ సైన్స్, స్కూల్ అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్, పీఈటీలకు శిక్షణ ఇస్తారు. అలాగే జాన్సన్ గ్రామర్ స్కూల్‌లో ఎస్ఏ తెలుగు, ఎస్ఏ హిందీ, ఎస్ఏ లాంగ్వేజ్ పండితులకు శిక్షణ ఇస్తారు. జిల్లాలోని 15 మండలాల్లో కూడా శిక్షణ తరగతులు జరుగుతాయి. వీటిలో ఎల్ఎఫ్ఎల్ హెడ్ మాస్టర్లు, ఎస్‌జీటీలకు శిక్షణ ఇవ్వనున్నారు. ప్రైమరీ టీచర్స్ వారివారి మండలాల్లో నిర్వహించే శిక్షణ కేంద్రాల్లో పాల్గొంటారు. ప్రతి సెంటర్‌కు ఒక కోర్సు డైరెక్టర్ ఉంటారు. ఐదురోజులపాటు నిర్వహించే శిక్షణ తరగతులకు ఉపాధ్యాయులందరు హాజరుకావాలని డీఈవో విజయకుమారి కోరారు.



ఘటనా స్థలం వద్ద రోధిస్తున్న మృతుడి భార్య

తాగొద్దని మందలించినందుకు..

- మేడ్చల్‌లో నడి రోడ్డుపై వ్యక్తి దారుణ హత్య

మేడ్చల్ టౌన్, మే 19(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పట్టణంలో అందరు చూస్తుండగానే ఓ వ్యక్తిని మరో వ్యక్తి కత్తితో దారుణంగా హతమార్చాడు. తాగిన మత్తులో ఇంట్లో వారితో గొడవ పడినందుకు మందలించాడని నడిరోడ్డుపై కడతేర్చాడు. సోమవారం మేడ్చల్‌లో తీవ్ర కలకలం సృష్టించిన ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మేడ్చల్ పట్టణంలోని రైల్వే స్టేషన్ సమీపంలోని సరస్వతీనగర్‌లో గుజరాత్ రాష్ట్రానికి చెందిన సోలంకి మోతీలాల్(43) వృత్తిరీత్యా భవన నిర్మాణ కార్మికుడు. అదే కాలనీలో ఉంటున్న మేనత్త కొడుకు శంకర్(35) ఆదివారం తప్పతాగి కుటుంబ సభ్యులతో గొడవ పడి బయటకు వెళ్లి దగ్గర్లోని రైల్వే స్టేషన్ ప్లాట్‌ఫామ్‌పై పడుకుని తిరిగి రాలేదు. దీంతో శంకర్ కుటుంబసభ్యులు మోతీలాల్‌కు విషయం తెలుపడంతో అతను శంకర్‌ను సముదాయించి ఇంటికి తీసుకొచ్చాడు. ఈక్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది.అనంతరం ఇరువురి కుటుంబ సభ్యులు కల్పించుకుని వారిని సముదాయించారు. సోమవారం ఉదయం 7 గంటలకు మోతీలాల్ ఇంటి పక్కనే ఉన్న తమ బంధువుల ఇంటికి వెళ్తుండగా శంకర్ రాత్రి జరిగిన గొడవను మనుసులో పెట్టుకుని మరోసారి మోతీలాల్‌తో గొడవకు దిగాడు. ఈ క్రమంలో శంకర్ తన వద్ద ఉన్న కత్తితో వెనుకనుంచి మోతీలాల్‌ను విచక్షణారహితంగా కడుపులో, ఛాతీలో పొడిచి పరారయ్యాడు. తీవ్ర గాయాలతో రక్తపు మడుగులో కొన ఊపిరితో ఉన్న మోతీలాల్‌ను చికిత్స నిమిత్తం స్థానికులు 108లో ఆసుపత్రికి తరలిస్తున్న క్రమంలో మృతి చెందాడు. మోతీలాల్ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నామని మేడ్చల్ సీఐ సత్యనారాయణ పేర్కొన్నారు.

వైభవంగా పోచమ్మ, మైసమ్మ జాతర

మేడ్చల్ టౌన్, మే 19 (ఆంధ్రజ్యోతి): మేడ్చల్ మున్సిపల్ పూడూరు పోచమ్మ, మైసమ్మ ఆలయ జాతర సోమవారం వైభవంగా జరిగింది. ఈ ఉత్సవాలను నిర్వాహకులు అంగరంగ వైభవంగా నిర్వహించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్, మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి తోటకూర వజ్రేష్‌యాదవ్, డీసీసీ అధ్యక్షుడు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.



ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ ఈటల

బార్వాద్‌లో భూలక్ష్మమ్మ బోనాలు

కోట్‌పల్లి: మండల పరిధిలోని బార్వాద్‌లో భూలక్ష్మమ్మ అమ్మవారి ఆలయ వార్షికోత్సవాన్ని భాగంగా నిర్వాహకులు పెరుమాల నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులు అమ్మవారికి బోనాలు, నైవేద్యం సమర్పించారు. హోమం, ప్రత్యేక పూజలు చేశారు. భక్తులకు అన్నదానం చేశారు.

బీఆర్ఎస్‌లోకి కాంగ్రెస్ కార్యకర్తలు

పరిగి,మే 19 (ఆంధ్రజ్యోతి): పీరంపల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సోమవారం రైతుబంధు మండల మాజీ కో-ఆర్డినేటర్ కేబీరాజు ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. పరిగిలోని తన నివాసంలో 20మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే కె.మహేశ్‌రెడ్డి కండువాకప్పి పార్టీలోకి ఆహ్వానించారు.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందని, అందుకే బీఆర్ఎస్‌లో చేరుతున్నట్లు వారు తెలిపారు.

చౌదరిగూడ పీహెచ్‌సీకి రూ.2.5కోట్లు మంజూరు

చౌదరిగూడ, మే 19 (ఆంధ్రజ్యోతి): జిల్లేడ్ చౌదరిగూడలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణానికి రూ.2.5కోట్లు మంజూరయ్యాయని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు చలివేంద్రంపల్లి రాజు తెలిపారు. సోమవారం పార్టీ మండల కార్యాలయంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మండల అభివృద్ధికి భారీగా నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. త్వరలోనే పీహెచ్‌సీ నిర్మాణ పనులకు ఎమ్మెల్యే భూమిపూజ చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు వెంకట్‌నర్సింహారెడ్డి, నర్సింహులు, బాల్‌రాజ్, యాదగిరిగౌడ్, అజ్జు, రాంచందర్, అఫ్సర్, నాగేందర్, కుమార్, రాము, వెంకటేశ్, భాస్కర్, వేణు, రవికుమార్, వెంకట్రాములు, సుదర్శన్‌రెడ్డి పాల్గొన్నారు.

కమలంలో కుమ్ములాటలు!

(ఐదో పేజీ తరువాయి)

సైతం కృషి చేసినా.. నాయకులు మాత్రం తమ పట్టు వీడకపోవడం గమనార్హం. అందరినీ సమన్వయం చేసేందుకు కృషి చేయాల్సిన కొందరు రాష్ట్ర నేతలు పార్టీలో గ్రూపు రాజకీయాలను ప్రోత్సహించడమే కాకుండా, నాయకుల మధ్య సమన్వయం కుదరకుండా ఆజ్యం పోస్తున్నారంటూ కిందిస్థాయి కార్యకర్తలు వాపోతున్నారు.

కొనసాగుతున్న విభేదాలు...

ప్రహ్లాదరావు తర్వాత జిల్లా అధ్యక్ష పదవి వికారాబాద్ ప్రాంత వాసులకే దక్కింది. ముందుగా సదానందరెడ్డికి పార్టీ జిల్లా బాధ్యతలు అప్పగించగా, ఆయన నియామకాన్ని సీనియర్ నాయకులు కొందరు తీవ్రంగా వ్యతిరేకించారు. సదానందరెడ్డికి, ఆయనను వ్యతిరేకించే సీనియర్ల మధ్య సయోధ్య కుదిర్చేందుకు ఎన్నో ప్రయత్నాలు జరిగినా ఫలితం లేకపోయింది. చివరకు ఆ వర్గం ఆయనకు దూరంగా ఉండిపోయింది. పార్టీని బలోపేతం చేయాలని చేసిన ప్రయత్నాలకు కింది స్థాయి నాయకత్వం నుంచి సరైన మద్దతు లభించలేదు. ఈ పరిస్థితి ముఖ్యంగా వికారాబాద్ నియోజకవర్గంలో నెలకొంది. గత అసెంబ్లీ ఎన్నికల్లో పార్టీ టికెట్ నవీన్ కుమార్‌కు దక్కేలా చేయడంలో సదానందారెడ్డి కీలక పాత్ర పోషించారు. అయితే ఈ నిర్ణయాన్ని పార్టీలో మెజార్టీ సీనియర్ నాయకులు వ్యతిరేకించారు. ఆ తర్వాత పార్టీ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన కోకట్ మాధవరెడ్డికి పార్టీలోని ఓ వర్గం దూరంగా ఉంటూ వచ్చింది. అధ్యక్షులుగా సదానందరెడ్డి, మాధవరెడ్డి కొనసాగిన సమయంలో కంటే ప్రస్తుతం పార్టీలో అంతర్గత విబేధాలు మరింత తారాస్థాయికి చేరాయి. పార్టీ అధ్యక్షుడిగా డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిని నియమించిన తర్వాత సీనియర్ నాయకుల నుంచే కాకుండా కింది స్థాయి నాయకుల నుంచి కూడా సహాయ నిరాకరణ కొనసాగుతున్నట్లు చర్చ కొనసాగుతోంది. పార్టీ పరంగా చేపట్టే కార్యక్రమాలకు ఆశించిన స్థాయిలో నాయకులు, కార్యకర్తలు హాజరు కాకపోవడం గమనార్హం. పార్టీలో విబేధాలు ఉన్న విషయం రాష్ట్ర ముఖ్య నాయకుల దృష్టిలో ఉన్నా.. ఇంత వరకు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

అధ్యక్షుడి పిలుపునకు స్పందన అంతంతే...?

పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో మరణించిన సైనికులకు నివాళులు, యుద్ధంలో పాల్గొంటున్న సైనికులకు మద్దతుగా మేము సైతం కార్యక్రమం నిర్వహించేందుకు బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. అయితే ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకుల కంటే డాక్టర్లు, బీఆర్ఎస్ నాయకులు, విద్యార్థులే ఎక్కువ సంఖ్యలో కనిపించారు. పార్టీలకతీతంగా నిర్వహించిన కార్యక్రమమైనా సొంత పార్టీ శ్రేణులు మాత్రం ఆయన చెబితే మేము రావాలా అన్న ధోరణితో దూరంగా ఉన్నట్లుగా తెలుస్తోంది. పార్టీలో చేరిన కొన్ని నెలలకే బీజేపీ జిల్లా అధ్యక్షుడిగా నియామకమైన డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పట్టణ, మండల అధ్యక్షులను కలుపుకోలేక పోతున్నారనే విమర్శలు వస్తున్నాయి. పార్టీ జిల్లా అధ్యక్షుడిగా అందరినీ కలుపుకొని వెళ్లాల్సిన ఆయన తాను అనుకున్నదే చేయడం తప్ప నాయకులందరినీ ఒకేతాటిపైకి తీసుకువచ్చి ఎలా ముందుకు సాగుదామనే ఆలోచన చేయడం లేదని పార్టీ నాయకులు మండిపడుతున్నారు.

ఇలాగైతే స్థానిక సంస్థల ఎన్నికల్లో?

లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించిన బీజేపీ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ సత్తా చాటాలని భావిస్తోంది. పార్టీలో అంతర్గత విబేధాలు సమసిపోయే విధంగా రాష్ట్ర, జాతీయ ముఖ్య నేతలు చొరవ తీసుకోకపోతే ఎంపీటీసీ, జడ్పీటీసీ, మునిసిపల్, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీజేపీకి ఆశించిన స్థాయిలో స్థానాలు దక్కే అవకాశాలు లేవనేది అందరికీ తెలిసిందే. ఆశించిన స్థానాల కంటే ఎక్కువ స్థానాలను గెలుచుకునేందుకు అవకాశం ఉన్న ఈ పరిస్థితుల్లో అంతర్గత కుమ్ములాటలు తలనొప్పిగా మారాయి. జిల్లా పార్టీ అధ్యక్షుడిగా ఎన్నికైన రాజశేఖర్‌రెడ్డి ఇంకా ప్రమాణ స్వీకారం కూడా చేయలేదు. మునిసిపల్ ఎన్నికల్లో జిల్లాలోని నాలుగు మునిసిపాలిటీల్లో వికారాబాద్, తాండూరు, పరిగి మునిసిపాలిటీల్లో బీజేపీ గతంలో కంటే ఎక్కువ సంఖ్యలో కౌన్సిలర్ పదవులను గెలుచుకునేందుకు అవకాశాలు ఉన్నా.. ఏ మేర సద్వినియోగం చేసుకోగలుగుతారనేది ప్రశ్నార్థకంగా మారిందని రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పార్టీ అధిష్టానం అసంతృప్త నాయకులతో సమావేశం నిర్వహించి అందరినీ ఒకతాటిపై నడిపించే విధంగా చొరవ తీసుకుంటుందా, లేదా? అనేది తెలియాలంటే వేచి చూడాల్సిందే.

కరన్‌కోట్ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా ఇస్మాయిల్



తాండూరురూరల్, మే 19 (ఆంధ్రజ్యోతి): తాండూరు మండలం కరన్‌కోట్ పంచాయతీ ఇన్‌చార్జి కార్యదర్శిగా ఇస్మాయిల్‌కు అధికారులు బాధ్యతలు అప్పగించారు. కరన్‌కోట్ పంచాయతీ కార్యదర్శి ఆనంద్‌రావు బదిలీ అయ్యారు. అప్పటి నుంచి ఓగీపూర్ పంచాయతీ కార్యదర్శి అమరేశ్వరికి అదనంగా కరన్‌కోట్ పంచాయతీ బాధ్యతలు అప్పగించారు. మేజర్ పంచాయతీ కావడంతో అదనపు బాధ్యతల వల్ల అమరేశ్వరి ఇబ్బందులు పడుతున్నారు. ఈ మేరకు సోమవారం మల్కాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఎండీజఇస్మాయిల్‌ను కరన్‌కోట్ ఇన్‌చార్జి కార్యదర్శిగా నియమిస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. నేడు(మంగళవారం) బాధ్యతలు చేపట్టనున్నారు.

సీసీ రోడ్డుకు భూమిపూజ



భూమిపూజ చేస్తున్న నాయకులు

కొడంగల్, మే 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కస్తూర్‌పల్లి గ్రామంలో సీసీరోడ్డు పనులకు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్ సోమవారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడుతుందన్నారు. మండలంలోని గ్రామాలు, తండాలు అభివృద్ధి పథంలో దూసుకువెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.అశోక్, ఉపాధ్యక్షుడు లక్ష్మణ్‌గౌడ్, నాయకులు దాసరి భీమప్ప, పుష్పల్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, చాకలి అశోక్, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలు మానసికోల్లాసానికి దోహదం



టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న హనుమంతు ముదిరాజ్

దౌల్తాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): క్రీడలు శారీరక ధారుఢ్యం, మానసికోల్లాసానికి దోహదపడతాయని కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల హనుమంతు ముదిరాజ్ అన్నారు.మండలంలోని చెల్లాపూర్ గ్రామంలో క్రికెట్ టోర్నమెంట్‌ను సోమవారం ప్రారంభించారు. క్రికెట్ టోర్నమెంట్‌లో గెలుపొందే జట్టుకు రూ.20వేలుతో పాటు రన్నర్ ట్రోఫీ, జెర్సీలు ఆయన అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

క్రీడల పట్ల ఆసక్తి చూపాలి

ఘట్‌కేసర్, మే 19(ఆంధ్రజ్యోతి): యువత క్రీడల పట్ల ఆసక్తి చూపాలని ఘట్‌కేసర్ గురుకుల కళాశాల విద్యార్థి నందం సేతు నాగవిహారి తెలిపారు. మండలంలోని రాంపల్లిలోని రిక్కిల్‌పోర్డ్ పాఠశాల వద్ద సొంత నిధులతో ఆయన ఫుట్‌బాల్ మైదానం ఏర్పాటు చేసి యువతకు క్రీడలపై అవగాహన కల్పించారు.

నీటి పాత బిల్లులను మాఫీ చేయాలి

ఘట్‌కేసర్, మే 19(ఆంధ్రజ్యోతి): పోచారం మున్సిపాలిటీలోని పలు కాలనీల్లో మిక్స్‌డ్ వాటర్ వస్తున్నందున నీటి పాత బిల్లులను 50శాతం మాఫీ చేయాలని పోచారం మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్‌రెడ్డి సోమవారం హెచ్‌ఎండబ్ల్యుఎస్ జీఎం సునీల్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎండబ్ల్యుఎస్ ఎఈ ప్రభాకర్ రెడ్డి, నాయకులు సుర్వి శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలి

ధారూరు, మే19(ఆంధ్రజ్యోతి): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ కల్పించాలని నాగారం గ్రామ ఎస్సీలు కలెక్టర్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి తమ గ్రామ పంచాయతీ ఎస్సీలకు రిజర్వేషన్ అవకాశం కల్పించలేదని తెలిపారు.

ఘనంగా ధ్వజస్తంభ ప్రతిష్ఠాపన

దౌల్తాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సోమవారం ధ్వజస్తంభ ప్రతిష్ఠాపనను ఘనంగా నిర్వహించారు. పూజా కార్యక్రమాల్లో కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి కోట్ల హనుమంతు ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ నర్సింహ ఆయనను శాలువాతో సన్మానించారు.

పుచ్చలపల్లి సుందరయ్య ఆదర్శప్రాయుడు



తాండూరు: నివాళులర్పిస్తున్న సీపీఎం నాయకులు, కార్యకర్తలు

ఘట్‌కేసర్, మే 19(ఆంధ్రజ్యోతి): ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు పుచ్చలపల్లి సుందరయ్య అందరికీ ఆదర్శప్రాయుడని సీపీఎం సీనియర్ నాయకుడు చింతల యాదయ్య తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీలో సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి సబిత, నాయకులు యాదగిరి, నాగమణి, సునీతదేవి పాల్గొన్నారు.

దుద్యాల: దుద్యాల మండల కేంద్రంలో సోమవారం సీపీఎం ఆధ్వర్యంలో పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఎం జిల్లా నాయకుడు బుస్స చంద్రయ్య మాట్లాడుతూ పుచ్చలపల్లి సుందరయ్య సమాజ గమనాన్ని నిరంతరం అధ్యాయనం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, నర్సయ్య, రాములు, శ్రీనివాస్, రాజు, దాదుమీయ తదితరులు పాల్గొన్నారు.

తాండూరు: కామ్రేడ్ పుచ్చపల్లి సుందరయ్య వర్ధంతిని పురస్కరించుకొని సీపీఎం ఆధ్వర్యంలో తాండూరులో సోమవారం ఘనంగా నివాళులర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు కె.శ్రీనివాస్, సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు యు.బుగ్గప్ప, కేవీపీఎస్ కార్యదర్శి యు.మల్కయ్య, ఎంహెచ్‌పీఎస్ పట్టణ అధ్యక్షుడు సాధిక్, సీపీఎం నాయకులు బాలస్వామి, రాజు, సురేష్ పాల్గొన్నారు.

పరిగి: పుచ్చలపల్లి సుందరయ్య జీవితం ఆదర్శనీయమని సీపీఎం జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.వెంకటయ్యలు అన్నారు. పరిగిలో సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం పుచ్చలపల్లి సుందరయ్య 40వ వర్ధంతిని ఆ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు ఎండీ హబీబ్, రఘురాం, లాలయ్య, రమేష్, అయూబ్, అమీర్, గోపాల్, అనిల్, రాములు పాల్గొన్నారు.

మత్స్య శిక్షణ కేంద్రం ప్రారంభమెప్పుడో!

(ఐదో పేజీ తరువాయి)

రోగాల నివారణ, చేపల ఉత్పత్తి తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు. సంవత్సరానికి మూడు బ్యాచ్‌ల చొప్పున శిక్షణ ఇస్తారు. ముఖ్యంగా ఆక్వా కల్చర్‌పై శిక్షణ ఇక్కడ అందిస్తారు. రాష్ట్రంలో నీటి వనరులు, అనువైన భూములు, అవసరమైన మౌళిక సదుపాయాలు పుష్కలంగా ఉండటంతో మత్స్య సంపదను అభివృద్ధి చేసి మత్సకారులను ఆర్థికంగా బలోపేతం చేయాలనేది ప్రభుత్వ లక్ష్యంగా ఉంది. ముఖ్యంగా ఆక్వా కల్చర్‌ను సుస్థిర పరిచేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటున్నది. శిక్షణ కేంద్రంలో దాదాపు రూ.50 లక్షలతో ఆక్వా ల్యాబ్‌లను కూడా ఏర్పాటు చేస్తున్నారు. మత్స్య సాగు బడి ద్వారా రైతులకు కావాల్సిన సాంకేతిక సలహాలు, సూచనలు అందించడంతో పాటు ఆక్వా రైతులకు నాణ్యమైన ఇన్‌పుట్స్ అందేటట్లు చూడటం, ఇంటిగ్రేటెడ్ ల్యాబుల ద్వారా నిరంతరంగా వ్యాధుల పరివేక్షణ, నివారణ తదితర అంశాలపై సంఘాల వారికి శిక్షణ అందిస్తారు. మంచి సాగు పద్ధతులు పర్యావరణ సంరక్షణపై శాస్త్రీయ పరిశీలన చేపట్టడం, పర్యావరణ అనుకూల పెంపకం పద్ధతులపై అవగాహన కల్పిస్తారు.

వృథాగా భవన నిర్మాణాలు

ఆక్వా సాగులో ఉత్పన్నమయ్యే సామాజిక ఆర్థిక విషయాలు, సాంకేతికపరమైన అంశాలు, ఆక్వాసాగు చేపట్టుకు అవలంబించవలసిన మంచి సాగు పద్ధతులపై మత్స్య శాఖ శిక్షణ కేంద్రంలో అవగాహన కల్పిస్తారు. అయితే అన్ని ఉన్నా అల్లుడి నోట్లో శని అన్నట్లు.. మత్స్య శాఖ శిక్షణ కేంద్రం నిర్మాణం పూర్తై ఏళ్లు గడుస్తున్నా ప్రారంభానికి మాత్రం నోచుకోవడం లేదు. దీంతో రూ.కోట్లు పెట్టి నిర్మించిన భవనాలు వృథాగా ఉండిపోతున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఇక్కడ అలంకరణ చేప పిల్లల ఉత్పత్తి కేంద్రం ఉండేది. ఇళ్లల్లో అక్వేరియంలో పెంచుకునే విధంగా అలంకరణ చేపపిల్లల ఉత్పత్తి కేంద్రంలో రంగురంగుల చేపపిల్లలను ఉత్పత్తి చేసి విక్రయించేవారు. కొన్నేళ్లకు చేపపిల్లల ఉత్పత్తి కేంద్రం మరుగునపడిపోయి కేంద్రాన్ని మూసివేశారు. తెలంగాణ ఏర్పడ్డాక రాష్ట్రంలోని మత్స్యకారుల కోసం శిక్షణకేంద్రం నిర్మించారు. ఇప్పటికైనా టీఎస్ఎఫ్‌టీఐను ప్రారంభించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని మత్స్యకారులు కోరుతున్నారు.

ఆత్మీయ వీడ్కోలు

బషీరాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): మండల తహసీల్దార్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న వై.వెంకటేశ్‌కు సోమవారం కార్యాలయం ఉద్యోగులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహసీల్దార్ రుక్సానబేగం, ఆర్ఐ నాగార్జునరెడ్డితో పాటు కింది స్థాయి ఉద్యోగులు పలువురు తహసీల్దార్‌కు శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. తహసీల్దార్ సేవలను ఉద్యోగులు పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్లు కృష్ణకుమార్, నవీన్‌కుమార్, డి.గోవింద్, టి.అంజనేయులు, రికార్డ్ అసిస్టెంట్లు నర్సమ్మ, బిచ్చప్ప, మున్నప్ప, కంప్యూటర్ ఆపరేటర్ అరుణ్, వీఆర్ఏలు బంటు మాదప్ప, ఆఫీస్ సబార్డినేట్ అనంతయ్య తదితరులు పాల్గొన్నారు.



తహసీల్దార్‌ను సత్కరించిన డీటీ, ఆర్ఐ ఉద్యోగులు

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి) : వికారాబాద్ పట్టణంలోని మేరి ఏనాట్స్ హైస్కూల్‌లో 1989లో 7వ తరగతి చదువుకున్న పూర్వవిద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని ఓ ఫాంహౌస్‌లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఆ నాటి మిత్రులు అందరూ పాల్గొని వారి గురించి తెలుసుకున్నారు అదే విధంగా ఆ రోజుల్లో పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను పిలిపించి సన్మానించారు.



36 సంవత్సరాల తరువాత కలిసిన మేరి ఏ నాట్స్ స్కూల్ విద్యార్థులు

రసాయన ఎరువుల వాడకం తగ్గించాలి



ఘట్‌కేసర్ రూరల్: రైతుముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో పోస్టర్ ఆవిష్కరిస్తున్న వ్యవసాయ శాస్త్రవేత్తలు, అధికారులు

ఘట్‌కేసర్ రూరల్, మే 19(ఆంధ్రజ్యోతి): రైతులు రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడి భూసారాన్ని పెంచుకోవాలని వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రొఫెసర్ నరేందర్‌రెడ్డి తెలిపారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ, ఎదులాబాద్ రైతువేదికలో సోమవారం రైతు ముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రైతులు ప్రైవేటు విత్తనాలను కాకుండా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో రూపొందించిన రకాలను వాడుకొని అధిక దిగుబడులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ నరేష్, ఏడీఏ వెంకట్రామిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి లావణ్య, ఎఈవోలు జగదీష్, మంజుల, ఉదయ్‌కుమార్‌రెడ్డి పాల్గొన్నారు.

మూడుచింతలపల్లి: రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్త శ్రీదేవి తెలిపారు. లక్ష్మాపూర్‌లో సోమవారం జరిగిన రైతు ముగింట్లో శాస్త్రవేత్తల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వానాకాలం పంటసాగు కోసం కొనుగోలు చేసిన విత్తనాల రశీదులను భద్రపరుచుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రవికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

పరిహారం అందించి ఆదుకోండి

తాండూరు, మే 19 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బిజ్వారంలో విద్యుదాఘాతంతో ఎద్దు మృత్యువాత పడిందని నష్టపరిహారం ఇవ్వాలని బాధితురాలు తాండూరు సబ్‌కలెక్టర్ ఉమాశంకర్ ప్రసాద్‌ను కోరింది. కేవీపీఎస్ మల్కయ్య ఆధ్వర్యంలో సోమవారం బాధితురాలు సబ్‌కలెక్టర్‌ను కలిసి అనుమతి లేకుండా కరెంటు తీగలు వేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ నెల 12న ఉదయం 11 గంటలకు యశోద యొక్క ఎద్దు బీడుభూముల్లో గడ్డి మేయడానికి వెళ్లగా అక్కడే ఉన్న కురువ కిష్టప్ప, బసంతు, బాలరాజ్, మహేష్ వీళ్ల పొలానికి ఎలాంటి అనుమతి లేకుండా కరెంటుతీగల కంచెవేశారని తెలిపారు. ఎద్దు మృత్యువాతపడి వారం గడిచినా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు. బాధ్యులపై చట్టపరంగా చర్యలు తీసుకొని, బాధితురాలికి పరిహారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు యు. బుగ్గప్ప, మొగులప్ప, బాలప్ప, బోయిని శ్రీనివాస్, మొగులప్ప, పీట్ల నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

మేడ్చల్ టౌన్: మరమ్మతుల కారణంగా గుండ్లపోచంపల్లి, మెనమ్మగూడ, దూపల్లి ప్రాంతాల్లో మంగళవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని విద్యుత్ శాఖ అధికారులు పేర్కొన్నారు.

నేడు తాండూరులో కాంగ్రెస్ సన్నాహక సమావేశం

తాండూరు: ఈ నెల 20న (మంగళవారం) మధ్యాహ్నం 3 గంటలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సంస్థగత నిర్మాణ సన్నాహక సమావేశం ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇన్‌చార్జి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి పరిగి ఎమ్మెల్యే రామోహన్‌రెడ్డి, పార్టీ పరిశీలకులు, జిల్లా ఇన్‌చార్జి వినోద్‌కుమార్ హాజరు కానున్నట్లు తెలిపారు.

నాణ్యమైన విద్యను అందించాలి

ఘట్‌కేసర్ రూరల్: పాఠశాలలు ఏర్పాటు విద్యార్థులు నాణ్యమైన విద్యను అందిచాలని మాజీ జిల్లా పరిషత్ చైర్మన్, పీసీబీ డైరెక్టర్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి తెలిపారు. పోచారం మున్సిపాలిటీ, ప్రతాప్‌సింగారంలో వాత్సల్య, డే కేర్ అండ్ ప్రీ స్కూల్ పాఠశాలను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఫీర్జాదిగూడ మాజీ మేయర్ అమర్‌సింగ్, మాజీ ఎంపీటీసీ మలిపెద్ది వెంకట్రామిరెడ్డి, పాఠశాల నిర్వహకుడు గ్యార సురేష్, కీసరగుట్ట ఆలయ కమిటీ డైరెక్టర్ ప్రభాకర్‌గౌడ్, నాయకులు కందుల కమార్, చంద్రమౌళి, జున్ను స్వామి, విజయ్ పాల్గొన్నారు.

పాఠశాలలకు వంట పాత్రల పంపిణీ

పరిగి: పరిగి నియోజకవర్గంలో వివిధ పాఠశాలలకు సోమవారం వంట పాత్రలను పంపిణీ చేశారు. పరిగి, దోమ, కులకచర్ల, చౌడాపూర్, పూడూరు మండలాలల్లోని అన్ని పాఠశాలలకు వచ్చిన వంటపాత్రలు పరిగి ఎమ్మార్సీకి వచ్చారు. ఈమేరకు ఎంఈవో గోపాల్, ఎమ్మార్సీ సిబ్బంది కలిసి వివిధ పాఠశాలల్లోకు పంపిణీ చేశారు. వచ్చే జూన్ 12 నుంచి పాఠశాలలు ప్రారంభం కానున్న విషయం తెలిసిందే.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

కీసర రూరల్, మే 19 (ఆంధ్రజ్యోతి): ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కీసర పోలీస్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్ అన్నారు. కీసర టౌన్‌లో సోమవారం నిర్వహించే సంతలో మహిళలకు, వినియోగదారులకు దొంగతనాల నివారణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ హరిప్రసాద్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

కులకచర్ల: వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని పోలీసులు సూచించారు. కులకచర్లలో సోమవారం వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ అంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

రాగిజావా పంపిణీ

యాలాల: మండల కేంద్రంలో మాజీ సర్పంచ్ పేరి నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు, కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకుడు రాజేందర్‌రెడ్డి ఇప్పటికే చలివేంద్రాన్ని పారంభించారు. అట్టి చలి వేంద్రంలో సోమవారం ప్రజలకు రాగిజావా పంపిణీ చేశారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో వివాహిత ఆత్మహత్య

- అత్తింటి వేధింపులే కారణమా?
- హత్య చేశారంటూ కుటుంబసభ్యుల ఆరోపణ



అశ్విని (ఫైల్)

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): అనుమానాస్పద స్థితిలో ఓ వివాహిత ఆత్మహత్య చేసుకుంది. ఈ ఘటన వికారాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి. నిజామాబాద్ జిల్లా ఆర్మూర్‌కు చెందిన వడ్ల హన్మండ్లు, చంద్రకళ కూతురు అశ్వినికి వికారాబాద్‌కు చెందిన శంభూరి గారి కమ్మరి శ్రావణ్ కుమార్‌కు ఇచ్చి 15సంవత్సరాల కిందట వివాహం చేశారు. వారికి ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. ఐదేళ్ల వరకు అంతా బాగానే ఉన్నా ఆ తర్వాత నుంచి శ్రావణ్‌కుమార్ మద్యంసేవించి అశ్వినిని చిత్రహింసలకు గురిచేశాడు. ఈ విషయమై పెద్దలు పలుమార్లు పంచాయితీ పెట్టి శ్రావణ్‌కు నచ్చజెప్పినా ప్రయోజనం లేకపోయింది. భర్త పరిస్థితితో అశ్విని వారికి ఉన్న షెటర్లలో ఒక షెటర్‌లో టైలరింగ్ షాపు పెట్టి కుటుంబాన్ని పోషించుకుంటూ వచ్చింది. ఈ నేపథ్యంలో షాపు ఎందుకు పెట్టావని శ్రావణ్ అన్న శ్రీకాంత్‌చారి, వదిన అనురాధ అశ్వినిని ప్రశ్నించారు. దీంతో శ్రావణ్ అన్నవదినలను ఆస్తి విషయమై అడగగా నీ భార్య బతికుండగా ఆస్తి ఇచ్చేది లేదని తేల్చిచెప్పారు. దీంతో శ్రావణ్ ఈనెల 18న(ఆదివారం)మధ్యాహ్నం 3గంటలకు అశ్విని తండ్రికి ఫోన్‌చేసి జరిగిన విషయాన్ని తెలిపాడు. అదే సమయంలో శ్రావణ్ అశ్వినిని దూషించడంతో ఆమె మనస్తాపంతో మధ్యరాత్రి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది. అయితే అదే రాత్రి 1.50గంటలకు అశ్విని తండ్రికి ఫోన్‌చేసిన శ్రావణ్ మీకూతురు చనిపోయిందని చెప్పాడు. వచ్చిచూసే సరికి మృతదేహాన్ని వికారాబాద్ ప్రభుత్వ ఆస్పత్రి మార్చురీకి తరలించారు. తన కూతురు అత్తింటివారు చిత్రహింసలు పెట్టారని, ముగ్గురు కలిసి తన కూతురును చంపి ఆత్మహత్యగా చిత్రీకరించి ఉంటారని మృతురాలి తండ్రి హన్మండ్లు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమ్‌కుమార్ తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

తూప్రాన్, మే 19 (ఆంధ్రజ్యోతి): తూప్రాన్ పట్టణ పరిధి కరీంగూడ (రావెల్లి) సమీపంలో ఆదివారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓయువకుడు మృతిచెందినట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు. మేడ్చల్ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన కొమ్ము జగన్ (32) బోరు రిపేరర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం రాత్రి తూప్రాన్ నుంచి బైక్‌పై స్వగ్రామం లింగాపూర్ వెళ్తున్నాడు. మార్గమధ్యలో కరీంగూడ చౌరస్తా సమీపంలో మూల మలుపు వద్ద ఎదురుగా వెళ్లి మిషన్ భగీరథ సంప్‌హౌజ్ ప్రహరీని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలపాలైన జగన్ అక్కడికక్కడే మృతిచెందాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తూప్రాన్ ఎస్ఐ శివానందం తెలిపారు.

వేర్వేరు చోట్ల నలుగురు అదృశ్యం

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): వేర్వేరు చోట్ల నలుగురు అదృశ్యమయ్యారు. వికారాబాద్ పరిధిలో ఇద్దరు, పోచారం పరిధిలో ఒకరు, ఘట్‌కేసర్ పరిధిలో మరొకరి జాడ తెలియకపోవడంతో సంబంధీకులు పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ మునిసిపల్ పరిధిలోని గిరిగేట్‌పల్లి గ్రామానికి చెందిన నవనీత(19) మే 16న భోజనం చేసి కుటుంబసభ్యులతో కలిసి ఇంట్లో నిద్రపోయింది. అయితే మరుసటి రోజు ఉదయం 5గంటలకు ఆమె తండ్రి అంజయ్య లేచిచూడగా ఆమె ఇంట్లో కనిపించలేదు. వెంటనే తల్లిదండ్రులు వికారాబాద్‌లో ఫిర్యాదు చేశారు. అదేవిధంగా మోమిన్‌పేట మండలం మొరంగపల్లి గ్రామానికి చెందిన చాకలి పెద్ద నర్సింహులు(75) ఈనెల 16వ తేదీన వికారాబాద్ పట్టణంలోని నర్సింగ్ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన ఒక పెళ్లికి హాజరయ్యారు. వివాహం ముగిశాక సుమారు రాత్రి 11గంటలకు తన పెద్దకూతురితో కలిసి పూడూరు వద్ద ఉన్న చిన్న కూతురు ఇంటికి వెళ్తానని చెప్పి ఫంక్షన్‌హాల్ నుంచి బయల్దేరాడు. అయితే తన కూతురు ఇంటికి చేరుకోలేదు. దీంతో కుటుంబసభ్యులు వికారాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఇరువురి మిస్సింగ్ కేసులు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ భీమ్‌కుమార్ తెలిపారు. అదేవిధంగా పోచారం ఐటీ కారిడార్ పోలీసుస్టేషన్ పరిధిలో ఓ బాలిక అదృశ్యమైంది. చత్తీస్‌గడ్‌కు చెందిన దుగేష్ కశ్యప్ మూడు నెలల క్రితం కుటుంబసభ్యులతో కలిసి పోచారం మున్సిపాలిటీ, అన్నోజిగూడ వైభవ్‌కాలనీలో కూలీపనులు చేసుకుంటున్నారు. నెల కిందట తన చెల్లి బృహస్పతి కశ్యప్(15సంవత్సరాలు)అన్నోజిగూడలో ఉంటున్న దుగేష్ కశ్యప్ ఇంటికి వచ్చింది. కాగా ఈనెల 14న తన చెల్లి ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగి రాలేద సోమవారం రాత్రి పోచారం ఐటీకారిడార్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ రాజుశర్మ తెలిపారు. అదేవిధంగా ఘట్‌కేసర్ పట్టణానికి చెందిన వెంకటసాయి కృష్ణతో జ్యోతికి ఎనిమిది సంవత్సరాల క్రితం వివాహమైంది. ఈనెల 15 ఉదయం పని నిమిత్తం ఇంట్లో నుంచి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. భార్య జ్యోతి తెలిసిన వారిని, బంధువులను, స్నేహితులను విచారించిన ఫలితం లేదు. దీంతో సోమవారం రాత్రి ఘట్‌కేసర్ పోలీసులను ఆశ్రయించింది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ పరశురాం తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

చౌడాపూర్, మే 19 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని ఓ కిరాణా దుకాణంలో రేషన్ సన్నబియ్యం ఐదు క్వింటాళ్లు పట్టుబడ్డాయి. కులకచర్ల పోలీసులు పక్కా సమాచారంతో సోమవారం చౌడాపూర్‌లోని చించేటి చంద్రశేఖర్ కిరాణా దుకాణంలో తనిఖీలు నిర్వహించారు. రేషన్‌కు సంబంధించిన ఐదు క్వింటాళ్ల సన్న బియ్యం లభించాయి. ఈ మేరకు కులకచర్ల పీఎస్‌కు బియ్యాన్ని తరలించారు. సివిల్‌సప్లయి డీటీఆసీఫ్ పంచనామా నిర్వహించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రమేశ్ తెలిపారు.

29న భూముల కౌలు హక్కు వేలం

వికారాబాద్, మే 19 (ఆంధ్రజ్యోతి): ఈనెల 29న శ్రీ నంబిగురు స్వామి మఠం భూముల కౌలుహక్కు వేలం నిర్వహించనున్నట్లు అనంతగిరి ఆలయ ఈవో నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. నవాబుపేట మండలం చిట్టిగిద్ద, తమ్మారెడ్డిపల్లిలో గల నంబిగురు స్వామి మఠం వ్యవసాయ భూములు సర్వేనంబర్ 405లో 12.29 ఎకరాలు, సర్వేనెంబర్ 406లో 4.02 ఎకరాలు, సర్వేనెంబర్ 407లో 17.19 ఎకరాలు, సర్వేనెంబర్ 491లో 26.04 ఎకరాలు మొత్తం 60.14ఎకరాల భూమిని మూడు సంవత్సరాలు వ్యవసాయం చేసుకునేందుకు కౌలుకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కౌలు వేలం 29న గురువారం ఉదయం 11గంటల నుంచి నంబిగురుస్వామి మఠం ప్రాంగణంలో నిర్వహిస్తామన్నారు. ఆసక్తి గల వారు రూ.5వేలు డిపాజిట్ చేసి కౌలు హక్కు వేలంలో పాల్గొనాలని సూచించారు. హక్కు పొందని వారికి డిపాజిట్ డబ్బులు తిరిగి వెనక్కి ఇవ్వబడుతుందని తెలిపారు. కావున పాల్గొనదలచిన వారు వ్యవసాయదారులు, రైతులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

వేంకటేశ్వరస్వామి కమాన్ నిర్మాణానికి భూమిపూజ

దోమ, మే 19 (ఆంధ్రజ్యోతి): దోమ మండలంలోని మైలారం గేటు దగ్గర సోమవారం శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానానికి వెళ్లే రోడ్డుమార్గంలో కమాన్ నిర్మాణానికి అర్చకులతో గ్రామస్థులు భూమిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాజు, డీలర్‌ల సంఘం మండల అధ్యక్షుడు ప్రకాశ్, మాజీ ఎంపీటీసీలు గోవర్ధన్, రాములు పాల్గొన్నారు.